GITAM UNIVERSITY
(Estd. u/s 3 of the UGC Act, 1956)
VISAKHAPATNAM • HYDERABAD • BENGALURU

**గీతం విశ్వవిద్యాలయం**
**విశాఖపట్నం**

# గీతం తో కార్డినల్ స్ట్రైచ్ 'వర్సిటి అవగాహన ఒప్పందం

## సైబర్ సెక్యూరిటి సహా పలు కోర్సులకు నిర్ణయం

మేనేజ్‌మెంట్ కోర్సుల నిర్వహణలో పేరొందిన అమెరికాలోని కార్డినల్ స్ట్రైచ్ విశ్వవిద్యాలయంతో బుధవారం తేది: 03-05-2017 న గీతం విశ్వవిద్యాలయం అవగాహనా ఒప్పందాన్ని కుదర్చుకుంది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో పేరొందిన కార్డినల్ స్ట్రైచ్ విశ్వవిద్యాలయం ఎమ్ఓయు కు సంబంధించిన చర్చలను సైతం ఆన్‌లైన్ విధానంలో హైటెక్ పద్ధతిలో నిర్వహించటం విశేషం. కాగా గీతం విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.షీలా, అకడమిక్ ఛైర్‌పర్సన్ కె.పి.సి.కిషన్ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదే సమయంలో కార్డినల్ స్ట్రైచ్ విశ్వవిద్యాలయం అకడమిక్ వ్యవహారాల ఉపాధ్యక్షుడు డాక్టర్ జెఫ్ సెన్స్, అకడమిక్ మరియు కమ్యూనిటి ఎంగేజ్‌మెంట్ డైరక్టర్ డాక్టర్ మార్క్ జెన్‌సర్, బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాల డీన్ డాక్టర్ ఫిలిప్ ఆండర్‌సన్, ఆన్‌లైన్ లెర్నింగ్ స్కూల్ డైరక్టర్ డాక్టర్ హెూప్ లీ చర్చలలో పాల్గొన్నారు.

గీతం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు మాట్లాడుతూ భారతదేశంలో ఐటి రంగం విస్తరిస్తున్న నేపథ్యంలో సైబర్ సెక్యూరిటి ప్రధాన అంశంగా మారిందని దీనికి సంబంధించి గీతం విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్‌లో ప్రత్యేక కోర్సులను నిర్వహిస్తోందని తెలిపారు. అలాగే భారతదేశంలో తొలిసారిగా ఫింటెక్ అకాడమిని గీతం లో నెలకొల్పామని దీని ద్వారా నూతన కోర్సులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. విశాఖ నగరం ఫార్మా పరిశ్రమలతో పాటు హెల్త్ సిటి ద్వారా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో హాస్పిటల్ మేనేజ్‌మెంట్, నర్సింగ్ కోర్సులను అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్వహించడానికి కార్డినల్ స్ట్రైచ్ విశ్వవిద్యాలయం సహకారం తీసుకుంటామని తెలిపారు. రెండు విశ్వవిద్యాలయాలు ఉపయుక్తమైన కోర్సులను రూపొందించాలని సూచించారు. కార్డినల్ స్ట్రైచ్ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డాక్టర్ జెఫ్ సెన్స్ మాట్లాడుతూ ముందుగా స్వల్పకాలిక కోర్సులతో ప్రారంభించి సంయుక్త అధ్యయనాల వరకు విశ్వవిద్యాలయాల మధ్య అనుబంధం కొనసాగాలన్నారు. తమ విశ్వవిద్యాలయంలో జరిగే వేసవి శిక్షణా కార్యక్రమాలకు గీతం పరిశోధకులను ఆహ్వానించారు. గీతం విశ్వవిద్యాలయం మేనేజ్‌మెంట్ కోర్సులలో నూతన అంశాలను చేర్చడానికి తమ సహకారం అందిస్తామన్నారు.

కార్యక్రమంలో ఇరు విశ్వవిద్యాలయాల అధికారులు పాల్గొన్నారు.

**తేది: 03-05-2017,**
**విశాఖపట్నం.**

**ఎన్.వి.నరసింహం**
**పత్రికా సంబంధాల అధికారి**